04-01-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ముఖ్యమైనది స్మృతి యాత్ర, స్మృతి ద్వారానే ఆయుష్షు పెరుగుతుంది, వికర్మలు వినాశనమవుతాయి, స్మృతిలో ఉండేవారి అవస్థ, మాటలు, నడవడిక చాలా ఫస్ట్ క్లాస్ గా ఉంటాయి"

ప్రశ్న:- పిల్లలైన మీకు దేవతలకన్నా ఎక్కువ సంతోషము ఉండాలి - ఎందుకు?

జవాబు:- ఎందుకంటే మీకు ఇప్పుడు చాలా పెద్ద లాటరీ లభించింది. భగవంతుడు మిమ్మల్ని చదివిస్తున్నారు. సత్యయుగములో దేవతలు, దేవతలను చదివిస్తారు. ఇక్కడ మనుష్యులు, మనుష్యులను చదివిస్తారు. కానీ ఆత్మలైన మిమ్మల్ని స్వయంగా పరమాత్మయే చదివిస్తున్నారు. మీరు ఇప్పుడు స్వదర్శన చక్రధారులుగా అవుతున్నారు. మీలో మొత్తం జ్ఞానమంతా ఉంది. దేవతలలో ఈ జ్ఞానం కూడా లేదు.

పాట:- మేల్కోండి ప్రేయసులారా మేల్కోండి... (జాగ్ సజనియా జాగ్...)

ఓం శాంతి. కొత్త యుగంలో దేవీ-దేవతలు ఉంటారు. వారు కూడా మనుష్యులే కానీ వారి గుణాలు దేవతల వలె ఉంటాయి. వారు వైష్ణవులు, డబుల్ అహింసకులు. ఇప్పుడు మనుష్యులు డబుల్ హింసకులుగా ఉన్నారు, కొట్లాడుకుంటారు కూడా, కామ ఖడ్గాన్ని కూడా ఉపయోగిస్తారు. దీనిని మృత్యులోకము అని అంటారు, ఇందులో వికారీ మనుష్యులు ఉంటారు. దానిని దేవలోకము అని అంటారు, అందులో దేవీ-దేవతలు ఉంటారు. వారు డబుల్ అహింసకులుగా ఉండేవారు. వారి రాజ్యం కూడా ఉండేది. కల్పం యొక్క ఆయుష్షు లక్షల సంవత్సరాలు ఉన్నట్లయితే ఏ విషయము గురించి ఆలోచన కూడా రాదు. ఈ రోజుల్లో కల్పము ఆయుష్షును తగ్గించుకుంటూ వెళ్తున్నారు. కొందరు 7000 సంవత్సరాలు అంటారు, కొందరు 10000 సంవత్సరాలు అంటారు. తండ్రి ఉన్నతోన్నతుడైన భగవంతుడని మరియు వారి పిల్లలమైన మనము శాంతిధామములో ఉంటామని కూడా పిల్లలకు తెలుసు. మనం మార్గాన్ని తెలియజేసే మార్గదర్శకులము. ఈ యాత్ర గురించిన వర్ణన ఎక్కడా లేదు. గీతలో మన్మనాభవ అన్న పదము ఉంది కానీ దాని అర్థమేమిటి? స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి, ఇది ఎవరి బుద్ధిలోకి రాదు. ఎప్పుడైతే తండ్రి వచ్చి అర్థం చేయిస్తారో, అప్పుడే ఎవరి బుద్ధిలోకైనా వస్తుంది. ఈ సమయంలో మీరు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. మనుష్యులు ఇక్కడ ఉన్నారు, దేవతలు సత్యయుగములో ఉంటారు. తప్పకుండా మీరు ఇప్పుడు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. ఇప్పుడు ఇది మీ ఈశ్వరీయ మిషన్. నిరాకార పరమాత్మ గురించి మనుష్యులెవ్వరూ అర్థం చేసుకోలేరు. నిరాకారునికి కాళ్ళు, చేతులు ఎక్కడి నుండి వచ్చాయి. శ్రీకృష్ణునికి కాళ్ళు, చేతులు అన్నీ ఉన్నాయి. భక్తి మార్గంలో ఎన్ని శాస్త్రాలను తయారుచేసారు.

ఇప్పుడు పిల్లలైన మీ వద్ద చిత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. చిత్రం ఉంటే ఈ చిత్రంపై ఇది అర్థం చేయించాలి అని గుర్తుకొస్తుంది, ఇంకా ఎన్నో చిత్రాలు తయారవుతూ ఉంటాయి. బాగా పైన ఉన్న ఆత్మల చిత్రాన్ని కూడా చూపించాలి. అక్కడ అన్నీ ఆత్మలే ఆత్మలు కనిపిస్తాయి. ఆ తర్వాత సూక్ష్మవతనము, దాని కింద మనుష్య లోకాన్ని కూడా చూపిస్తారు. మనుష్యులు ఏ విధముగా చివరిలో వచ్చి మళ్ళీ పైకి వెళ్తారు అనేది చూపిస్తారు. రోజురోజుకు కొత్త ఆవిష్కరణలు వెలువడుతూ ఉంటాయి. ఇప్పుడు ఎన్ని చిత్రాలైతే ఉన్నాయో అంత సేవను కూడా చేయాలి. తర్వాత-తర్వాత ఎటువంటి చిత్రాలు తయారవుతాయంటే, వాటి ద్వారా మనుష్యులు వెంటనే అర్థం చేసుకుంటారు. వృక్షము చాలా త్వరగా పెరుగుతూ ఉంటుంది. కల్పపూర్వము ఎవరు ఏ పదవిని పొంది ఉంటారో, ఏ రిజల్టు వెలువడి ఉంటుందో అదే వెలువడుతుంది. చివరిలో వచ్చేవారు మాలలోని మణులుగా అవ్వలేరని కాదు. వారు కూడా అవుతారు. నవ విధ భక్తిని చేసేవారు రాత్రి-పగలు భక్తిలోనే నిమగ్నమై ఉంటారు, అప్పుడే వారికి సాక్షాత్కారాలు జరుగుతాయి. ఇక్కడ కూడా అటువంటివారు వెలువడుతారు. రాత్రి-పగలు కష్టపడి పతితం నుండి పావనంగా అవుతారు. అవకాశము అందరికీ ఉంది. చివరిలో కొందరు మిగిలిపోతారని కాదు. డ్రామాయే ఈ విధంగా తయారై ఉంది, ఎవ్వరూ మిగిలిపోరు. అన్ని వైపులా సందేశాన్ని ఇవ్వాలి. ఒక్కరు మిగిలిపోయారని, అతను ఫిర్యాదు చేసారని శాస్త్రాలలో ఉంది. ఈ చిత్రాలు వార్తాపత్రికలు మొదలైనవాటిలో కూడా ముద్రించబడతాయి. మీకు కూడా ఆహ్వానాలు లభిస్తూ ఉంటాయి. తండ్రి వచ్చారని అందరికీ తెలుస్తుంది. ఎప్పుడైతే పూర్తి నిశ్చయము ఉంటుందో అప్పుడు పరుగెడతారు. పేరు ప్రఖ్యాతమవుతూనే ఉంటుంది. నవయుగము అని సత్యయుగాన్నే అంటారు. నవయుగము అన్న వార్తాపత్రిక కూడా వెలువడుతుంది. న్యూఢిల్లీ అని అంటారు కానీ న్యూఢిల్లీలో ఈ పాత కోటలు, చెత్త మొదలైనవి

ఉండవు. ఇప్పుడు అయితే ప్రతి వస్తువు పద్ధతి లేకుండా ఉంది. సత్యయుగములో తత్వాలన్నీ కూడా నియమానుసారంగా ఉంటాయి. ఇక్కడైతే పంచతత్వాలు కూడా తమోప్రధానముగా ఉన్నాయి. అక్కడ అందరూ సతోప్రధానముగా ఉంటారు కావున ప్రతి తత్వము నుండి సుఖము లభిస్తుంది. దుఃఖము అన్న మాటే ఉండదు. దాని పేరే స్వర్గము. తప్పకుండా ఇప్పుడు మనము తమోప్రధానంగా అయిపోయాము అంటూ ఈ విషయాలన్నింటినీ ఇప్పుడు మీరు అర్థం చేసుకుంటారు. సతోప్రధానంగా అయ్యేందుకు పురుషార్థము చేసి లక్ష్యాన్ని చేరుకుంటున్నాము, మిగిలినవారంతా అంధకారములో ఉన్నారు. మనం ప్రకాశములో ఉన్నాము. మనం పైకి వెళ్తున్నాము, మిగిలినవారంతా కిందకు పడిపోతున్నారు. ఈ విచార సాగర మంథనమంతా పిల్లలైన మీరు చేయాలి. శివబాబా నేర్పిస్తారు. వారు మంథనము చేయరు. బ్రహ్మ మంథనము చేయవలసి ఉంటుంది. మీరందరూ విచార సాగర మంథనము చేసి అర్థం చేయిస్తారు. కొందరికైతే మంథనము అస్సలు నడవదు. వారికి పాత ప్రపంచమే గుర్తుకొస్తుంది. బాబా అంటారు - పాత ప్రపంచాన్ని పూర్తిగా మర్చిపోండి. కానీ నంబరువారు పురుషార్థానుసారముగా రాజధాని స్థాపన అవుతుందని బాబాకు తెలుసు. తండ్రి అంటారు, నేను వచ్చి రాజధానిని స్థాపన చేసి మిగిలినవారందరినీ తిరిగి తీసుకువెళ్తాను. వారు కేవలం తమ-తమ ధర్మాలను స్థాపన చేస్తారు. వారి వెనుక వారి ధర్మం వారు వస్తూ ఉంటారు. వారిని ఏం మహిమ చేస్తాము. మహిమ అయితే మీకుంది. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం వారినే హీరో, హీరోయిన్ అని అనడం జరుగుతుంది. వజ్రతుల్యమైన జన్మ మరియు గవ్వతుల్యమైన జన్మ అని మీ విషయంలోనే చెప్తూ ఉంటారు. మళ్ళీ మీరు ఒక్కసారిగా పిలక నుండి పడిపోయి పూర్తిగా కిందకు వచ్చేస్తారు. ఈ సమయంలో పిల్లలైన మీకు దేవతల కన్నా ఎక్కువ సంతోషము ఉండాలి ఎందుకంటే మీకు లాటరీ లభించింది. మిమ్మల్ని ఇప్పుడు భగవంతుడు చదివిస్తున్నారు. అక్కడైతే దేవతలు, దేవతలను చదివిస్తారు, ఇక్కడ మనుష్యులు, మనుష్యులను చదివిస్తారు మరియు ఆత్మలైన మిమ్మల్ని పరమపిత పరమాత్మ చదివిస్తారు. తేడా ఉంది కదా.

బ్రాహ్మణులైన మీరు రామరాజ్యాన్ని మరియు రావణరాజ్యాన్ని కూడా అర్థం చేసుకున్నారు. ఇప్పుడు మీరు ఎంతగా శ్రీమతముపై నడుస్తారో అంతగా ఉన్నత పదవిని పొందుతారు. అజ్ఞానకాలములో ఏదైతే చేస్తారో అదంతా తలక్రిందులుగానే అవుతుంది. బాల్యములో చిన్న వయస్సు బుద్ధి ఉంటుంది, ఆ తర్వాత యుక్త వయస్సు బుద్ధి ఉంటుంది. 16-17 సంవత్సరాల తర్వాత నిశ్చితార్థం జరుగుతుంది. ఈ రోజుల్లోనైతే అశుద్ధత ఎంతగానో ఉంది. ఒడిలో ఉన్న పిల్లలకు కూడా నిశ్చితార్థము చేసేస్తారు. ఆ తర్వాత ఇచ్చి-పుచ్చుకోవడాలు మొదలుపెట్టేస్తారు. అక్కడ వివాహాలు ఎంత రాయల్ గా జరుగుతాయి. మీరు అన్నీ సాక్షాత్కారంలో చూసారు. ఎంతగా ముందుకు వెళ్తూ ఉంటారో అంతగా మీరు అన్ని సాక్షాత్కారాలలో చూస్తారు. మంచి ఫస్ట్ క్లాస్ యోగీ పిల్లల ఆయుష్షు పెరుగుతూ ఉంటుంది. తండ్రి అంటారు, యోగముతో మీ ఆయుష్షును పెంచుకోండి. యోగములో మేము ఢీలాగా ఉన్నామని పిల్లలు భావిస్తారు. స్మృతిలో ఉండేందుకు కష్టపడతారు కానీ ఉండలేకపోతారు. ఘడియ-ఘడియ మర్చిపోతారు. వాస్తవానికి ఇక్కడ ఉండేవారి చార్టు చాలా బాగుండాలి. బయటైతే వ్యాపార-వ్యవహారాలనే చిక్కులో ఉంటారు. తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ ఇక్కడే మీరు సతోప్రధానంగా అవ్వాలి. భోజనం తయారుచేస్తూ, పనులు చేస్తూ తక్కువలో తక్కువ 8 గంటలు నన్ను స్మృతి చేయండి, అప్పుడు అంతిమంలో కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. ఎవరైనా మేము 6-8 గంటలు యోగములో ఉంటాము అని అంటే బాబా అంగీకరించరు. చాలా మందికి సిగ్గుగా అనిపిస్తుంది, చార్టు వ్రాయరు. అర్ధగంట కూడా స్మృతిలో ఉండలేరు. మురళీని వినడమనేది స్మృతి ఏమీ కాదు, అది ధనాన్ని సంపాదించడము. స్మృతి చేసేటప్పుడు వినడం ఆగిపోతుంది. కొంతమంది పిల్లలు స్మృతిలో మురళీని విన్నాము అని రాస్తారు కానీ అది స్మృతి కాదు. నేను ఘడియ-ఘడియ మర్చిపోతాను అని బాబా స్వయం అంటారు! స్మృతిలో భోజనము తినడానికి కూర్చుంటాను. బాబా, మీరైతే అభోక్త కదా. బాబా, మీరు కూడా తింటున్నారు, నేను కూడా తింటున్నాను అని ఎలా అనగలను. కొన్ని-కొన్ని విషయాలలో బాబా కూడా తోడుగా ఉన్నారు అని అంటారు. ముఖ్యమైనది స్మృతి యాత్ర. మురళి సబ్జెక్ట్ పూర్తిగా వేరు. స్మృతి ద్వారా పవిత్రముగా అవుతారు, ఆయుష్షు పెరుగుతుంది. అంతేకాని మురళీ వినేటప్పుడు బాబా వీరిలో ఉన్నారు కదా అని భావించడం కాదు. మురళీని వినడం ద్వారా వికర్మలు వినాశనమవ్వవు. ఇందులో శ్రమ ఉంది. చాలా మంది పిల్లలు ఏ మాత్రమూ స్మృతి చేయలేరని బాబాకు తెలుసు. స్మృతిలో ఉండేవారి అవస్థ, మాట, నడవడిక పూర్తిగా వేరుగా ఉంటాయి. స్మృతి ద్వారానే సతోప్రధానముగా అవుతారు. కానీ మాయ ఎటువంటిదంటే అది పూర్తిగా మూర్ఖులుగా చేసేస్తుంది. చాలామందిలో రోగము మళ్ళీ తిరగబడుతుంది. ఏ మోహమైతే ఉండేది కాదో, అది తిరగబడుతుంది. అందులో చిక్కుకుని చనిపోతారు. ఇది చాలా శ్రమతో కూడుకున్న పని. మురళీని వినే సబ్జెక్ట్ వేరు. ఇది ధనాన్ని సంపాదించే విషయము. దీని వలన ఆయుష్షు పెరగదు, పావనముగా అవ్వరు, వికర్మలు వినాశనమవ్వవు. మురళీని అయితే ఎందరో వింటారు. అయినా కానీ వికారాలలో పడిపోతూ ఉంటారు. నిజము

చెప్పారు. పవిత్రముగా ఉండలేకపోతే మరి ఇక్కడకు ఎందుకు వస్తున్నారు? అని బాబా అంటారు. అప్పుడు, బాబా - నేను అజామిళుడిని, ఇక్కడకు వస్తేనే పావనముగా అవుతాను కదా, ఇక్కడకు రావడం ద్వారా ఎంతో కొంత బాగుపడతాను లేకపోతే ఎక్కడకు వెళ్ళను, దారి అయితే ఇదే కదా. ఇటువంటివారు కూడా వస్తారు. ఏదో ఒక సమయంలో బాణం తగులుతుంది. బాబా ఇక్కడి గురించి కూడా చెప్తారు. ఇక్కడికి అపవిత్రులు ఎవ్వరూ రాకూడదు. ఇది ఇంద్ర సభ. ప్రస్తుతమైతే వచ్చేస్తున్నారు. ఒకానొక రోజు ఈ ఆర్డర్ కూడా వెలువడుతుంది - ఎప్పుడైతే పక్కాగా గ్యారంటీ ఇస్తారో అప్పుడే రానిస్తారు. అప్పుడు, ఇది ఇటువంటి సంస్థ, ఇందులో అపవిత్రులు ఎవ్వరూ వెళ్ళలేరు అని భావిస్తారు. ఇది ఎవరి సభ అనేది పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. మనం భగవంతుడు, ఈశ్వరుడు, సోమనాథుడు, బబుల్ నాథుడి వద్ద కూర్చున్నాము. వారే పావనంగా తయారుచేసేవారు. ఇప్పుడు ఇక చివరిలో ఎంతోమంది వచ్చేస్తారు కావున ఇక ఎవరూ హంగామాలు మొదలైనవి చేయలేరు. ఈ ధర్మానికి చెందినవారు ఎవరైతే ఉంటారో వారు బయటకు వస్తారు. ఆర్యసమాజం వారు కూడా హిందువులే కానీ కేవలం మతాన్ని వేరుగా చేసుకున్నారు. దేవతలు సత్యయుగములో ఉంటారు. ఇక్కడ అందరూ హిందువులే. వాస్తవానికి హిందూ ధర్మమంటూ ఏదీ లేదు. ఈ హిందుస్థాన్ అన్నది దేశము పేరు. పిల్లలైన మీరు లేస్తూ, కూర్చుంటూ, నడుస్తూ, తిరుగుతూ స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి. విద్యార్థులకు చదువు గుర్తుండాలి కదా. మొత్తం చక్రమంతా బుద్ధిలో ఉంది. దేవతలకు మరియు మీకు కొద్దిపాటి తేడాయే మిగిలి ఉంది. పక్కా స్వదర్శన చక్రధారులుగా అయినట్లయితే ఇక విష్ణు కులము వారిగా అవుతారు. మేము ఇప్పుడు ఈ విధముగా అవుతున్నాము అని మీరు అర్థం చేసుకున్నారు. ఆ దేవతలే ఫైనల్. మీరు ఎప్పుడైతే కర్మాతీత అవస్థను చెరుకుంటారో, అప్పుడు ఫైనల్ అవుతారు. శివబాబా మిమ్మల్ని స్వదర్శన చక్రధారులుగా తయారుచేస్తారు. వారిలో జ్ఞానం ఉంది కదా. వారు మిమ్మల్ని తయారుచేసేవారు. మీరు తయారయ్యేవారు. బ్రాహ్మణులుగా అయి మళ్ళీ దేవతలుగా అవుతారు. ఇప్పుడు ఈ అలంకారాలను మీకు ఎలా ఇవ్వాలి? ఇప్పుడు మీరు పురుషార్థులు, తర్వాత మీరు విష్ణు కులము వారిగా అవుతారు. సత్యయుగము వైష్ణవ కులము కదా. కావున ఈ విధముగా తయారవ్వాలి. మీరు మధురముగా తయారవ్వాలి. ఇలాంటి-అలాంటి మాటలు మాట్లాడడం కన్నా మాట్లాడకుండా ఉండడం మంచిది. ఒక ఉదాహరణ ఉంది - ఇద్దరు కొట్లాడుకుంటూ ఉంటే, ఒక సన్యాసి అతనికి నోట్లో తావీజు వేసుకో, దానిని ఎప్పుడూ తీయవద్దు అని చెప్పారు. ఎందుకంటే అలా చేస్తే ఎదురు సమాధానం ఇవ్వలేరు. పంచ వికారాలను జయించడం అంత సామాన్యమైన విషయమేమీ కాదు. కొందరు తమ అనుభవాన్ని కూడా చెప్తారు - నాలో ఎంతో క్రోధము ఉండేది, ఇప్పుడు చాలా తగ్గిపోయింది. చాలా మధురముగా అవ్వాలి. నిన్న మీరు ఈ దేవతల గుణాలను గానం చేసేవారు, ఈ రోజు మేము ఈ విధముగా అవుతున్నాము అని భావిస్తారు. నంబరువారుగానే అలా అవుతారు. ఎవరైతే సేవ చేస్తారో వారి పేరును తప్పకుండా బాబా కూడా తీసుకుంటారు. దారిని చూపించాలి. మనకు కూడా ఇంతకుముందు ఏమీ తెలియదు. ఇప్పుడు ఎంత జ్ఞానం లభించింది. ఎవరైతే బాగా ధారణ చేయరో వారి రిపోర్టు వస్తుంది. బాబా, వీరిలో చాలా క్రోధము ఉంది అని అంటారు. వీరు ఆత్మిక సేవను చేయలేరు అని బాబాకు తెలిస్తే స్థూల సేవ కూడా ఉంది. బాబా స్మృతిలో ఉంటూ సేవ చేసినట్లయితే అది అహో భాగ్యము. ఒకరికొకరు స్మృతిని కలిగించుకుంటూ ఉండండి. స్మృతి ద్వారా ఎంతో బలం లభిస్తుంది. స్మృతి చేసేవారు చార్టు పెట్టాలి. చార్టు ద్వారా తెలిసిపోతుంది. ప్రతి ఒక్కరినీ బాబా అప్రమత్తం చేస్తూ ఉంటారు. విశ్వములో శాంతిని ఎంతగానో కోరుకుంటారు. తప్పకుండా ఒకప్పుడు విశ్వములో శాంతి ఉండేది. సత్యయుగములో అశాంతి యొక్క విషయమేదీ ఉండదు. మధురమైన తండ్రి మరియు మధురమైన పిల్లలు మొత్తం విశ్వమంతటినీ మధురముగా తయారుచేస్తారు. ఇప్పుడు ఆ మధురత ఎక్కడ ఉంది. అంతా మృత్యువే మృత్యువు ఉంది. ఈ ఆట అనేక సార్లు జరుగుతుంది మరియు జరుగుతూనే ఉంటుంది. ఇది ఎప్పుడూ సమాప్తము కాదు. చక్రము తిరుగుతూనే ఉంటుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. వికర్మలను వినాశనం చేసుకునేందుకు మరియు ఆయుష్షును పెంచుకునేందుకు స్మృతి యాత్రలో తప్పకుండా ఉండాలి. స్మృతి ద్వారానే పావనముగా అవుతారు, అందుకే తక్కువలో తక్కువ 8 గంటలు స్మృతి చార్టును తయారుచేసుకోవాలి.

2. దేవతల సమానంగా మధురముగా అవ్వాలి. ఇలాంటి-అలాంటి మాటలు మాట్లాడేందుకు బదులు అసలేమీ మాట్లాడకుండా ఉండడం మంచిది. ఆత్మిక సేవ మరియు స్థూల సేవ చేస్తూ ఉన్నప్పుడు తండ్రి స్మృతి ఉన్నట్లయితే అహో భాగ్యము.

వరదానము:- సేవలో ఉంటూ కర్మాతీత స్థితిని అనుభవము చేసే తపస్వీ మూర్త భవ

సమయము తక్కువగా ఉంది కానీ సేవ ఇప్పటికీ కూడా ఎంతో ఉంది. సేవలోనే మాయ వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. సేవలోనే స్వభావము, సంబంధాల విస్తారము ఉంటుంది, స్వార్థము కూడా ఇమిడి ఉంటుంది. అందులో ఏ మాత్రము బ్యాలెన్సు తక్కువైనా కానీ మాయ కొత్త-కొత్త రూపాలను ధరించి వస్తుంది, అందుకే సేవ మరియు స్వ స్థితుల బ్యాలెన్సును అభ్యాసము చెయ్యండి. యజమానులుగా అయ్యి కర్మేంద్రియాలనే కర్మచారుల నుండి సేవను తీసుకోండి, మనస్సులో ఒక్క బాబా తప్ప ఇంకెవ్వరూ లేరు - ఈ స్మృతి ఇమర్జ్ అయ్యి ఉండాలి, అప్పుడే కర్మాతీత స్థితి యొక్క అనుభవజ్ఞులు, తపస్వీ మూర్తులు అని అంటారు.

స్లోగన్:- కారణము రూపీ నెగెటివ్ ను సమాధానము రూపీ పాజిటివ్ గా చేయండి.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

ఫరిశ్తా స్థితిని అనుభవము చేయడానికి ఎటువంటి వ్యర్థమైన మరియు నెగెటివ్ సంకల్పాలు, మాటలు మరియు కర్మల నుండి విముక్తులుగా అవ్వండి. వ్యర్థము మరియు నెగెటివ్ - ఈ భారమే సదాకాలము కొరకు డీప్ సైలెన్సు అనుభవము చెయ్యనివ్వవు. ఇప్పుడు వ్యర్థమైన ఈ భారము నుండి సదా తేలికగా అయ్యి డబుల్ లైట్ ఫరిశ్తాగా అవ్వండి.